

# నగరమూ నరకమే!

కె.వి. శ్రీనివాస్

సూర్యం అప్పుడే సికింద్రాబాద్ రైల్వే స్టేషను ముందు సిటీ బస్సులో దిగాడు. నేరుగా ఆఫీసు గదిలోకి వెళ్ళి ఒక సహోద్యోగిని పరిచయం చేసుకున్నాడు.

"నా పేరు సుందరం. మీ పేరు"? అతని పేరు కూడా చెప్పాడు సూర్యం.

"సుందరం గారూ! హైదరాబాదు రావడం నాకు ఇదే మొదలు. ఈ భాగ్యనగర మంతా తనివి తీరా చూడాలనుంది. చూపిస్తార్గా ఏమంటారూ?"

"ఓహ్. వై నాట్! ష్యూర్." నడుస్తూ మాట్లాడుకుంటూ రైల్వే క్యాంటీనులో కూచున్నారు.

టీ త్రాగి బయటికి వస్తూండగా ఓ దృశ్యం సూర్యం కంటపడింది.

అది దృశ్యం కాదు! సంఘటన!

ఆ సంఘటన అతను ఇది వరకెన్నడూ చూడలేదు. విషాద సంఘటన!

కొడుకు శవాన్ని కాల్చి వేయడానికి డబ్బులు లేవంటూ బిచ్చమడుక్కుంటున్న ఓ ముష్టివాడిని, ఆ శవం ఎవరిదో కాదట కొడుకుదేనట... అతని ఏడుపులో తెలిసింది.

ఆ తండ్రి కొడుల వంటి మీద చిరిగి పోయిన బట్టలు, కొడుకు బట్టలపై అక్కడక్కడా రక్తపు మరకలు!

ఆ శవం కనబడీ కనబడనట్లుగా ఈగలు, దోమలు! దృశ్యం చూస్తున్న ప్రతీ మనిషికీ దుఃఖం వచ్చేలా ఏడుస్తున్నాడు ఆ తండ్రి. శవం దగ్గర ఓ తెల్లటి బట్ట. శవాన్ని చూస్తూ ఆ బట్టలో చిల్లర నాణాలు వేస్తున్న జన సందోహం. సూర్యం తొందరగా అక్కడి నుంచి వెళ్ళి పోయారు.

ఆ రోజు ఆఫీసు పని అంతా ముగించుకుని ఇంటికి వెళ్ళి పోయారు ఇద్దరు. "సుందరం! నాకు ఈ నగరమంతా ఎప్పుడు చూపిస్తావు?" సూర్యం అన్నాడు.

"చూపిస్తాను కానీ మీరే కళ్ళు మూసుకుని చూడాలి."

"ఎందుకూ?"

"ఈ నగరమంతా నరకమే కాబట్టి. క్షణం క్షణం భయం భయం!" నవ్వుతూ అన్నాడు సుందరం....

* * * * * *

రెండు రోజుల తరువాత.... ఆదివారం. కాచిగూడ మహేశ్వరి పరమేశ్వరి ముందు క్రాస్ రోడ్డులో.... అదే శవం..... అదే తండ్రి అదే.... దుఃఖం..... కాదు నటన! ఆ రోజు ఆఫీసు ముందు..... ఈనాడు సినిమా హాలు ముందు.

సూర్యం చూపుల్లో నమ్మలేని తనం. సుందరం ఏమనుకుంటాడో అని కూడా భయపడకుండా సూర్యం అన్నాడు. "సుందరం! మొన్న ఆఫీసు ముందు కూడా ఇదే బిచ్చగాడు కదా!"

"అవును వాడే వీడూ, వీడే వాడు."

"అదేమిటి సుందరం అంత తేలికగా అంటున్నావు? ఆ దృశ్యం చూసిన నీకు కన్నీరు రావడం లేదా?"

"కన్నీరా? ఎందుకి? వాడు రోజూ అలాగే అడుక్కుంటాడు. వాడు కొడుకు కూడా కాదు రోజూ దొరికిన దానిలో కొన్ని డబ్బులు పడేస్తాడు. దాని కోసం కన్నీరు ఎందుకు నూర్యం?"

"మరి ఆ డబ్బులు?"

"తెలుగు వారుణి వాహిని సేవిస్తాడు." అక్కడి నుంచి వెళ్ళి వరమేశ్వరిలో సినిమా చూసి ఇంటికి వెళ్ళిపోయారు - నూర్యం, నుందరం.

నూర్యంకి ఆ రోజు నిద్ర పట్టలేదు.... ఇదా భాగ్యనగరం చరిత్ర.....అనుకుంటూనే మెల్లగా కన్నంటుకుంది.

* * * * * *

మళ్లీ సరిగ్గా మూడు రోజుల తరువాత......బుధవారం.....

అతని చేతుల్లో కొడుకు శవాన్ని ఎత్తుకుని ఇంటింటికీ అడుక్కుంటూ నటిస్తున్న అదే బిచ్చగాడిని. ఆదే శవం... అతనికి ఆశ్చర్యం లేదు. నూర్యం ఆ విషయాన్నిక మామూలుగా తీసుకున్నాడు.

"...రేయ్ ఆగరా.... ఎందుకిలా బిచ్చగాడిగా అడుక్కుంటున్నావు? రోజూ ఇదేం అవతారం?" గదిలో నుంచి బయటకొస్తూ ముందున్న బిచ్చగాడిని అడిగాడు నూర్యం.

"ఏం సేయవంటారు బాబూ.... అవును బాబుగోరూ... ఎవరూ అడుగని పెశ్న మీరే అంటున్నారు ఎందుకని బాబు గోరూ. సిల్లి గవ్వయినా ఇయ్యక పోతిరి.... మీకేం బాధ బాబుగోరూ? బాంచన్! ఇదంతా కూడు కోసం బాబుగోరూ."

ఈ దేశంలో బ్రతకటానికి ఇన్ని అవతారాలు ఎత్తాలా? ఈ దేశం అందమయిందనీ, కరవూ కాటకాలకు చోటు లేదని ఎందరో భావకవులు రచించినా ఈ 'నగ్న' సత్యాలు..... అసత్యాలు గానే మిగిలి పోతాయా?

"మీరు ఇద్దరూ ఇలా ఎన్ని రోజుల నుంచి నటిస్తున్నారు?"

"రెండేండ్ల కాడినంది బాబుగోరూ." వాడు తలగోక్కుంటూ అన్నాడు.

"మరి రెండు సంవత్సరాల నుంచి అడుక్కు తింటుంటే ఎవరూ అడ్డు రాలేదా?"

ఇంకా ఏదో అడగాలనే ఆత్రుత.

"మమ్మల్ని నూసి నోల్లు గూడ ఇటువంటి పెశ్నలు ఎయ్యలేదు బాబుగారూ. ఇదే బట్టలో సిల్లరలు యేసేవాల్లండి. మీరే అడుగుతున్నారండీ ఈ పెశ్నలన్ని...."

నూర్యం మీద అసహ్యంతో అన్నట్టుంది ఆ మాటలు. అని వాడు ఇంకో ఇంటి ముందు..... అలా అలా..... అయిదు ఇండ్ల దూరం వెళ్ళి పోతున్నాడు.

నూర్యం మామూలుగా రోజూ లాగే ఆఫీసు నుంచి సాయంత్రం వచ్చి పడుకున్నాడు.

* * * * * *

ఇంకా తెలవారలేదు.

నూర్యం తొందరగా లేచి పనులు కానిచ్చుకున్నాడు. 'ఆఫీసు పని అంతా ఇంట్లోనే ముగించుకుని పోదాం' అనుకుని రాస్తూ కూర్చున్నాడు. అపుడు సమయం ఎనిమిదిన్నర కావస్తుంది. ఎస్సేప్ చెయిర్‌లో కూచుని రాస్తున్న సమయంలో.....అపుడు ఇంటి ముందు స్కూటరాగిన శబ్దం. కొంత సేపయిన క్షణం తరువాత ఇంట్లోకి బూట్ల చప్పుడు.... ఎవరో వస్తున్న కాలి అడుగుల చప్పుళ్లు.

"నూర్యం" వచ్చి పిలిచినట్టుగా....

తలెత్తి చూశాడు నూర్యం. ఎదురుగా నుందరం నిలబడి ఉన్నాడు. నుందరం ఇంత ప్రొద్దున్న ఏ నాడూ రాలేదు. కూచోమని సంజ్ఞ చేసాడు. నుందరం కూచున్నా అతనికి ఏదో చెప్పాలన్న తొందర.

"నూర్యం! నీకు ఆ బిచ్చగాడిని చూసిన క్షణమే బాధ గలిగిందని నాకు తెలును".

"ఎందుకు చెవుతున్నావు నుందరం?"

"రోజూ శవంగా నటించే ఆ బాబు, తండ్రిగా నటించే ఆ బిచ్చగాడూ నిజంగా శవాలయ్యారు నూర్యం."

"నుందరం! ఏమంటున్నావు ఇప్పుడు?"

"నిజం నూర్యం.... వాళ్లు నటించి చాలా డబ్బులు వసూలు చేశారని కొందరు బలమయిన బిచ్చగాళ్లు వచ్చి ఇద్దరినీ హత్య చేసి వెళ్లి పోయారట."

అనుకోకుండానే కళ్లల్లో గిర్రున నీళ్లు తిరిగాయి నూర్యానికి.

"అంతా అబద్ధం!" నమ్మలేనట్లుగా...

"లేదు నూర్యం! ఇంకొక చోద్యం విన్నావా - ఆ ఇద్దరూ చనిపోగానే పూడ్చేయడానికి డబ్బులు లేవని సిటీ బిచ్చగాళ్లందరూ ఆ రెండు శవాలను మధ్యన వేసుకుని చుట్టూ కూచుని ఏడుస్తూ నటిస్తూ మళ్లీ అడుక్కుంటున్నారట!!!"

"నుందరం - పోదాం పద ఆ ఇద్దరి శవాలనూ నేను దహనం చేస్తాను."

"లేదు నూర్యం - ఇప్పటికే మున్సిపాలిటీ పారవేసి ఉంటుంది. చూశావా నూర్యం బ్రతికుండగా నటిస్తూ ఆ బాబు అతన్ని బ్రతికించాడు. చచ్చి పోయినా ఆ రెండు శవాలు ఎంత మంది బిచ్చగాళ్లను బ్రతికిస్తున్నాయో."

భాగ్యనగరాన్ని అందంగా చూడాలనుకున్న నూర్యానికి అతని చరిత్రలో మరిచిపోలేని దుస్సంఘటనగా మనసులో ముద్రించుకు పోయింది. ఉద్యోగ రీత్యా అతను అక్కడి నుంచి వెళ్లి పోలేదు.

తన మనసును కదిలించే సంఘటనను ఎక్కడ చూసినా అతి సహజంగా తీసుకున్నాడు. కొన్ని రోజులు సెలవు... కొన్ని రోజులు చేసి తిరిగి వచ్చేశాడు నూర్యం.

○

## పేరే చాలా !



'అమితాభ్' అంతటి పాప్యులర్ నని చెప్పుకుంటున్న శేషన్ అంటే కొందరికి హడల్! ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా ఢిల్లీలోని మహారాణిబాగ్ ఓట్ల లెక్కింపు కేంద్రం పోలింగ్ ఏజెంట్‌ల పుణ్యమా అని దద్దరిల్లిపోయింది.

పోలింగ్ ఆఫీసర్లు 'కాస్త తగ్గండి పని సాగనివ్వండి' అంటూ కాళ్లా వేళ్లా పడ్డంత పని చేసినా ఏజెంట్లు మాత్రం దిగిరాలేదు. వాళ్ల గోల మరికాసేపు సాగితే టాపు లేచిపోయేదేమో కానీ, ఎవరో 'శేషన్ గారు విచ్చేస్తున్నారంటూ' బాంబు పేల్చారు. అంతే ఎక్కడి అల్లరి అక్కడే గప్‌చిప్.

అసలు శేషన్ గారికి అక్కడికి వెళ్లే ఉద్దేశ్యం కూడా కలిగి ఉండదు కాని పోలింగ్ ఆఫీసర్ గారి బ్రహ్మాండమైన ఐడియా పుణ్యమాని పోలింగ్ ఏజెంట్లంతా బుద్ధిమంతులై పోయారట!